# సాగునీరందక సతమతం

- దయనీయంగా మూడు గ్రామాల పరిస్థితి
- ఆలస్యంగా స్పందించిన అధికారులు...
- 250 ఎకరాల్లో వరిసాగు ఆందోళనకరం
- ఇద్దరితో కాలువ పర్యవేక్షణకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిన నీటిపారుదలశాఖ


బట్టపల్లి శివారుల్లో సాగునీరందక ఎండుతున్న పొలం

**సారంగాపూర్:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి రెండు తడుల సాగునీరందక మండలంలోని మూడు గ్రామాల రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సారంగాపూర్, పోతారం, బట్టపల్లి గ్రామాల్లో ప్రస్తుతం వరి పొలాలు గుండు, చిరుపొట్ట దశ, పొట్టదశ, గొలుసు దశలో ఉన్నాయి. ఇప్పుడు పొలాలకు తప్పనిసరిగా సాగునీరందించాలి. లేకపోతే ఇన్నిరోజులు పడిన శ్రమ అంతా వృథాగా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ మూడు గ్రామాల్లో 250 ఎకరాల్లో వరి చేతికందే పరిస్థితి ఉంటుందా లేదా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఒత్తిడితో అధికారులు ఆలస్యంగా స్పందించి నీరందించడంతో ఇప్పుడిప్పుడే పొలాలకు నీరుచేరుతోంది.

**మూడు గ్రామాలకు సాగునీరు...**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి డి–53,12 ఎల్.1ఆర్ కాలువ ద్వారా మండలంలోని సారంగాపూర్, బట్టపల్లి, పోతారం గ్రామాలకు సాగునీరందుతోంది. యాసంగికి వరినాట్లువేసే సమయంలో అధికారులు ఈ కాలువకు ఆశించిన మేర నీరు వదలడంతో 1ఆర్ కాలువ కింద పూర్తిస్థాయిలో సాగైంది. దీంతో 20 రోజులుగా నీటి విడుదల విషయంలో ఈ మూడు గ్రామాల రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆన్అండ్ఆఫ్ విధానంలో వస్తున్న నీరు ఫిబ్రవరి చివరి వారం నుంచి ఇప్పటి వరకు ఈ మూడు గ్రామాల రైతుల పొలాలకు ఆశించిన స్థాయిలో నీరుచేరలేదు. ఈ రెండు తడులతో పాటు మూడో తడి ప్రారంభమై మూడు రోజులవుతున్నా ఇప్పటికి పంటలకు నీరుచేరకపోవడంతో రైతులు నీటిపారుదల శాఖ అధికారుల తీరును తప్పుబట్టారు. వందల ఎకరాల్లో పంటలకు నీరందక బీటలు వారుతున్నాయి. పోతారం గ్రామశివారులోని పోసానుకుంటకిందినుంచి బట్టపల్లి గ్రామ రైతులకు వెళ్లే కాలువకు చుక్కనీరు చేరలేదు. మూడు గ్రామాల్లో దాదాపు 250 ఎకరాల్లో వరిపంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.


ఎండిపోయిన కాలువ

### అధికారులు దృష్టిపెట్టాలి



నీటిపారుదల శాఖ అధికారులు సారంగాపూర్, బట్టపల్లి, పోతారం గ్రామాల సాగుపై దృష్టిసారించాలి ఇప్పటికే పొలాలు ఎండిపోతున్నాయి. మరో నాలుగు రోజుల్లో నీరందకపోతే పంట చేతికి రాదు. బట్టపల్లిలో రమణారావు రైతువేసిన 5 ఎకరాల పొలం పూర్తిగా ఎండిపోయింది.
– కొక్కు గంగారాం, రైతు, సారంగాపూర్

### నీరు చేరడం లేదు



1ఆర్ కాలువకు ఆరు నెలల క్రితం గండిపడింది. కాలువకు పలుచోట్ల మరమ్మతులు ఉన్నాయి. ఈదుల్ల అక్విడేట్కు, ఇతర మరమ్మతులకు ప్రభుత్వం రూ.18 లక్షలు విడుదల చేసినా పనులు చేపట్టకపోవడంతో ఈ మూడు గ్రామాలకు సాగునీరు అందడం కష్టంగా మారింది.
– ఏలూరి రాజిరెడ్డి, రైతు, సారంగాపూర్

### ప్రత్యేక బృందం ఏర్పాటుచేశాం



సారంగాపూర్, పోతారం, బట్టపల్లి గ్రామాలకు వెళ్లే కాలువకు సాగునీరందించేందుకు సూపర్వైజర్, వర్క్ ఇన్స్పెక్టర్తో కలిపి ఒక బృందం ఏర్పాటు చేశాం. వీరు నిరంతరంగా పర్యవేక్షిస్తుంటారు. నీటి విడదల విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.
– దీఈ చక్రూనాయక్, నీటిపారుదల శాఖ

# అంధత్వ నివారణకు ‘కంటివెలుగు’


శిబిరాన్ని ప్రారంభిస్తున్న మార్క్ఫెడ్ మాజీ చైర్మన్

**కథలాపూర్:** అంధత్వ నివారణకు ప్రభుత్వం ‘కంటి వెలుగు’ కార్యక్రమం నిర్వహిస్తోందని మార్క్ఫెడ్ మాజీచైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్ మండలం భూషణరావుపేటలో ‘కంటివెలుగు’ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలు ఉచిత నేత్రవైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు ఇస్తారని, ఆపరేషన్లు ఉచితంగా చేస్తారన్నారు వైద్యసిబ్బంది సైతం ‘కంటివెలుగు’ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కూన సులోచన, ఎంపీటీసీ కొండ అంజనేయులు, వైద్యాధికారి శ్రీలక్ష్మి, గడ్డం భూమరెడ్డి, చెన్నవేని మహేశ్, మామిడిపెల్లి లింగారెడ్డి, అందె మహేందర్, రాజేశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగు శిబిరం వినియోగించుకోవాలి**

**కోరుట్లటౌన్:** ‘కంటివెలుగు’ వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బద్ది సుజాత అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో కంటివెలుగు వైద్యశిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. వారం రోజులు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ వైస్చైర్మన్ కాశిరెడ్డి మోహన్రెడ్డి, బద్ది మురళి, నర్సారెడ్డి, సాగర్, హెచ్ఎంశంకర్, వైద్యసిబ్బందిపాల్గొన్నారు.

**వైద్యసిబ్బందికి సన్మానం**

**రాయికల్:** మండలంలోని భూపతిపూర్లో ‘కంటివెలుగు’ కార్యక్రమంలో 12రోజులు విధులు నిర్వహించిన వైద్యఆరోగ్య శాఖ సిబ్బందిని సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఎంపీటీసీ మహేశ్వర్రావు సన్మానించారు. గ్రామంలోని 2,207 మందికి గాను 2,167 మందికి కంటిపరీక్షలు చేసి, 266 మందికి రీడింగ్ గ్లాసులు అందించామన్నారు. 550 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసులు ఆర్డర్ చేశామన్నారు. కార్యక్రమములో వైద్యాధికారి మహిపాల్, కేవీ క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీధర్, సువర్ణ సరోజ పాల్గొన్నారు.

## కథలాపూర్ ఎస్సైగా శ్వేత బాధ్యతలు స్వీకరణ


సీఐకి పూలమొక్క అందిస్తున్న ఎస్సై శ్వేత

**కథలాపూర్:** కథలాపూర్ ఎస్సైగా కె. శ్వేత సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై రామచంద్రం బదిలీకావడంతో సోమవారం రిలీవ్ అయ్యారు. కథలాపూర్ ఠాణాలో ఎస్సై శ్వేత బాధ్యతలు స్వీకరించి సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. కోరుట్ల సీఐ ప్రవీణ్కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**మల్యాల:** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని లేకపోతే చర్మవ్యాధులు, జలుబు, దగ్గు వ్యాపిస్తాయని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ డీఎంఅండ్హెచ్ఓ ఎస్.శ్రీనివాస్ అన్నారు. మల్యాల మండలకేంద్రంలోని తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులు జ్వరం, జలుబు, దగ్గుబారిన పడి అస్వస్థతకు గురికావడంతో సోమవారం మండల వైద్యులు సంతోష్కుమార్తో కలిసి కళాశాలలో వైద్యశిబిరం నిర్వహించి కళాశాలకు చెందిన 60మంది విద్యార్థులను పరీక్షించి, మందులు అందించారు. విద్యార్థులకు హెచ్బీ, సీబీపీ పరీక్ష, టైఫాయిడ్ పరీక్షలు చేయాలని వైద్యుడు సంతోష్కుమార్కు సూచించారు. డీపీఎంఓ దేవీసింగ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలు

**సారంగాపూర్/మల్లాపూర్/రాయికల్/జగిత్యాల రూరల్/జగిత్యాలఅగ్రికల్చర్/ధర్మపురి/రాయికల్/కొండగట్టు/మేడిపెల్లి/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజక వర్గాల్లో సోమవారం ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో కవిత పేరున ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ప్రధాన కూడళ్లు, పార్టీ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.

## సంక్షిప్త వార్తలు

**ల్యాబ్టెక్నీషియన్లకు సన్మానం**

**రాయికల్:** అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్స్డే సందర్భంగా లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ల్యాబ్ టెక్నీషియన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో వారుచేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్క్లబ్ అధ్యక్షుడు ఎద్దండి దివాకర్రెడ్డి, డీసీలు బత్తిని భూమయ్య, మ్యాకల రమేశ్ పాల్గొన్నారు.

**కూలీల సంఖ్య పెంచాలి**

**పెగడపల్లి:** వేసవి నేపథ్యంలో ఉపాధిహామీలో పేరు నమోదు చేసుకున్న ప్రతీ ఒకరికి పనికల్పించాలని ఎంపీవో మహేందర్ సూచించారు. మద్దులపల్లి, పెగడపల్లి గ్రామాల్లో సోమవారం పర్యటించారు. పల్లె ప్రకృతి వనం, వన నర్సరీ, శ్మశానవాటికలు పరిశీలించారు. అనంతరం ఉపాధిహామీ పనులు తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతీ గ్రామ పంచాయతీలో నిత్యం వందమంది కూలీలు ఉపాధిహామీ పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్యం, పచ్చదనంపై దృష్టిసారించాలన్నారు. సర్పంచులు శ్రీనివాస్, అనూషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఘనంగా మొల్లమాంబ జయంతి**

**ఇబ్రహీంపట్నం:** తొలితరం తెలుగు కవయిత్రి రామయణాన్ని తెలుగులోకి అనువదించిన కుమ్మరి మొల్లమాంబ జయంతిని మండలకేంద్రంలో కుమ్మరి సంఘం భవనంలో సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షుడు రాజరాపు అశన్న, ఉపాధ్యక్షుడు రాజరాపు తుక్కన్న, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి**

**రాయికల్:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారుడు తీగుళ్ల మల్లారెడ్డి సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2001 తెలంగాణ ఉద్యమం నుంచి తెలంగాణ రాష్ట్రం సాధించే వరకూ ఉద్యమాలు చేశామని, జైల్భరో, నిరాహార దీక్షలు చేపట్టామని గుర్తుచేశారు. ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సంజయ్కుమార్ను కోరారు.

**లబ్ధిదారుల ఎంపిక**

**జగిత్యాలరూరల్:** 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను మైనార్టీ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నామన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు లక్కీడ్రా పద్ధతిలో ఎంపిక చేస్తామన్నారు. యూనిట్లు కోసం లబ్ధిదారులు హాజరు కావాలని ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు.

**పీహెచ్సీలో బీపీ, షుగర్ ట్యాబ్లెట్లు అందుబాటు ఉంచాలి**

**మల్లాపూర్:** మండలకేంద్రంలోని పీహెచ్సీలో బీపీ, షుగర్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉంచాలని మాస్టీన్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుద్దుల గంగ నర్సయ్య అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. మండలంలోని 23 గ్రామాలకు చెందిన వృద్ధులు బీపీ, షుగర్ ట్యాబ్లెట్ల కోసం పీహెచ్సీకి వస్తారన్నారు. వృద్ధుల పట్ల ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైన పీహెచ్సీలో అందుబాటులో లేని బీపీ, షుగర్ ట్యాబ్లెట్లు తెప్పించి వృద్ధులకు పంపిణీచేయాలని డిమాండ్ చేశారు.

**శ్రీ ఉమమహేశ్వరాలయంలో పూజలు**

**మల్లాపూర్:** మండలంలోని కొత్తదాంరాజుపల్లి శ్రీ ఉమమహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయానికి ప్రతీ సోమవారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించి పూజలు చేస్తున్నారన్నారు. ఇకపై భక్తుల సౌకర్యార్థం ప్రతినెలా మొదటి సోమవారం ఆలయకమిటీ, దాతల విరాళాలతో అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. నేడు గ్రామానికి చెందిన బద్దం సాయిరెడ్డి–పద్మ దంపతులు అందించిన విరాళంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. సర్పంచ్ బద్దం సరిత, నాయకులు బద్దం కమలాకర్రెడ్డి, గ్రామస్తులు ఏలేటి లింగారెడ్డి, బద్దం శ్రీనివాస్రెడ్డి, గజ్జి రాజరెడ్డి, నర్సయ్య, పాల్గొన్నారు.

# సీఎం ఆరోగ్యంగా ఉండాలని పూజలు


ప్రదక్షిణలు చేస్తున్న ఆర్థికసంఘం చైర్మన్ దంపతులు

**సారంగాపూర్:** సీఎం కేసీఆర్ దంపతులు ఆరోగ్యంగా ఉండాలని దుబ్బరాజేశ్వరస్వామిని కోరుకున్నట్లు రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ గొడిసెల రాజేశంగౌడ్ తెలిపారు. సోమవారం సారంగాపూర్లోని దుబ్బరాజన్న ఆలయంలో రాజేశంగౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ కవితకు అంతా మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు దుబ్బరాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.85 లక్షలతో త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఆలయ అభివృద్ధికి మరో రూ.10 కోట్లు విడుదల చేయాలని సీఎంను కోరతానన్నారు. అంతకుముందు స్వామివారి ఆలయంలో అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ఈవో కోస్న కాంతారెడ్డి స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రం అందించి సన్మానించారు. ఆయన వెంట ఎంపీపీ కోల జమున, మాజీ ఎంపీపీ కాలగిరి బాపురెడ్డి, మాజీ సర్పంచ్ బైరి మల్లేశం యాదవ్, నాయకులు సిగిరి రాజిరెడ్డి ఉన్నారు.

## క్లుప్తంగా

### రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయాలని ఎంపీకి వినతి


ఎంపీతో మాట్లాడుతున్న నాయకులు

**కోరుట్ల:** రైల్వేస్టేషన్ను అభివృద్ధి చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ను కోరుట్ల నాయకులు కోరారు. ఈమేరకు తెలంగాణ ప్రజాసంఘాల జేసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, సీపీఐ రాష్ట్ర నాయకుడు చెన్న విశ్వనాథం సోమవారం ఢిల్లీలోని ఎంపీ అరవింద్ నివాసంలో కలిసి విజ్ఞప్తిచేశారు. రైల్వేస్టేషన్కు 25 ఎకరాల స్థలం ఉండి కూడా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని ఎంపీకి వివరించారు. దీనిపై ఎంపీ స్పందించారని రైల్వేఅధికారులతో ఫోన్లో మాట్లాడారని, రైల్వేస్టేషన్ అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని ఎంపీ అరవింద్ హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. ఎంపీని కలిసిన వారిలో ఎస్.రాజయ్య శ్రీగాద దేవదాసు ఉన్నారు.

### లక్కీడ్రాతో లబ్ధిదారుల ఎంపిక


లక్కీడ్రా తీస్తున్న మున్సిపల్ చైర్మన్

**రాయికల్:** పట్టణంలోని వైశ్యభవన్లో సోమవారం మైనార్టీ కార్పొరేషన్ లబ్ధిదారులను లక్కీడ్రాలో ఎంపిక చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సంతోష్కుమార్ తెలిపారు. చైర్మన్ మోరహన్మండ్లు, వైస్చైర్మన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్ తురగ శ్రీధర్రెడ్డి, మహేశ్గౌడ్ పాల్గొన్నారు.

### గ్రోమోర్ కేంద్రంపై చర్యలు తీసుకోవాలి


ఏవోకు ఫిర్యాదుచేస్తున్న గంగరాజం

**మల్లాపూర్:** నాసిరకం యూరియా విక్రయిస్తున్న గ్రోమోర్ కేంద్రంపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ మొరపు గంగరాజం కోరారు. సోమవారం మల్లాపూర్ మండలకేంద్రంలోని ఏవో కార్యాలయంలో ఏవో లావణ్యకు ఫిర్యాదుచేశారు. గ్రోమోర్ కేంద్రంలో ఇటీవల రెండు బ్యాగుల యూరియా కొనుగోలు చేశానన్నారు. కాగ పొలంలో చల్లెందుకు యూరియా బ్యాగులు తెరవగా నాసిరకంగా ఉన్నాయని సదరు కేంద్రం నిర్వాహకులను సంప్రదించగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో ఆ బ్యాగుతోనే వ్యవసాయశాఖ కార్యాలయం వెళ్లి గ్రోమోర్ కేంద్రంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

### ప్రజావాణిలో ఫిర్యాదు


కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

**మేడిపెల్లి:** భీమారం మండలం గోవిందారం గ్రామంలోని రేషన్డీలర్ పలు అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు గ్రామస్తులు ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్పై విచారణ జరిపి, లైసెన్స్ రద్దుచేయాలని ఇతరులకు కేటాయించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. నెల్లుట్ల ప్రభాకర్, పుర్రె నర్సయ్య, బుచ్చయ్య, గోపి, శ్రీనివాస్, నవీన్, గ్రామస్తులు ఉన్నారు.

### న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


విశ్రాంతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మెట్పల్లి:** న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు పేర్కొన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో సీడీపీ నిధులతో నిర్మించిన బార్ అసోసియేషన్ విశ్రాంతి గదిని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలోనే న్యాయవాదులకు మేలు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సత్యానారాయణ, అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పలువురు న్యాయవాదులు ఉన్నారు.

# ‘కాంగ్రెస్ హయాంలో ఏం చేశారు?


మాట్లాడుతున్న భోగ శ్రావణి

**జగిత్యాల:** కాంగ్రెస్ హయాంలో రైతులకు ఏం చేశారో చెప్పాలని, రైల్వేలైన్లు ఎన్ని తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ నాయకురాలు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ భోగ శ్రావణి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి ఇటీవల జగిత్యాలలో పర్యటిస్తూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. ఎంపీ అర్వింద్ పసుపు రైతులకు మద్దతు ధర కల్పించడంతోపాటు సుగంధ ద్రవ్యాల రీజినల్ బోర్డు ఏర్పాటుకు కృషిచేశారన్నారు. మ్యాంగో రైతుల కోసం ఢిల్లీకి ప్రత్యేక కిసాన్రైలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు రేవంత్రెడ్డి పాదయాత్ర చేస్తున్నారని విమర్శించారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ విషయంలో 2005లో ప్రభుత్వం హౌస్కమిటీని నియమించిందని, అందులో సభ్యుడిగా ఉన్న జీవన్రెడ్డి ఫ్యాక్టరీని తెరిపించేందుకు ఎందుకు కృషి చేయలేదో చెప్పాలని నిలదీశారు. బీజేపీ అంటే ఒక కుటుంబం అని, ఎవరి మధ్య విభేదాలు లేవని స్పష్టం చేశారు. బీజేపీ కార్యాలయం నుంచి వచ్చిన పిలుపుమేరకు, ఎంపీ అర్వింద్ సూచనల ప్రకారం కేంద్రమంత్రి అమిత్షాకు స్వాగతం పలికిన కార్యక్రమంలో పాల్గొన్నట్లు వివరించారు. బీజేపీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడారు. నియోజకవర్గ కన్వీనర్ మదన్మోహన్, పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్, నాయకులు తిరుపతి, ఎండబెట్ల వరుణ్, రంగు గోపాల్, మోహన్రెడ్డి, ఉమేశ్, ప్రశాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి


మంజూరు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

**మెట్పల్లి:** ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు సూచించారు. పట్టణంలోని వెంకట్రెడ్డి గార్డెన్లో సోమవారం మెప్మా ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 794 మహిళా సంఘాలకు రూ.1,08,25,017 వడ్డీలేని రుణాలు మంజూరవగా చెక్కులను సంఘాలకు ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల కు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత, కమిషనర్ జగదీశ్వర్గౌడ్, మెప్మా ఏవో శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ రాధ తదితరులున్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ కేసీఆర్ పాలన


లబ్ధిదారులతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**మల్యాల:** రాష్ట్రంలోని ప్రతీ గడపా లబ్ధిపొందేలా సంక్షేమ పథకాలు రూపొందించి, సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్గా మలిచారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు మల్యాల మండలకేంద్రంలోని రైతువేదికలో 59 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.65లక్షల విలువైన సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఏడు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్తో ఆడబిడ్డలకు అండగా నిలిచామని, రైతుబీమాతో రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు ఇస్తూ, రైతును రాజుగా చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్రావు, ఎంపీపీ మిట్టపల్లి విమల, మాజీ ఎంపీపీ ఎడిపెల్లి అశోక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, పొన్నం మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, చిన్న దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ‘ఇంకుడు గుంతల పనులు మాకొద్దు’


మాట్లాడుతున్న హరిణి

**ఇబ్రహీంపట్నం:** ఇంటింటికి ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు మాకొద్దని ఏదైనా ఏజెన్సీలకు అప్పగించాలని పలువురు సర్పంచులు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్పై మండల సర్పంచులకు, కార్యదర్శులకు , ఎంపీటీసీలకు , ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు జిల్లా కోఆర్డినేటర్ హరిణి అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. గతంలో నిర్మించిన ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల బిల్లులు ఇంకా ఇవ్వలేదని అధికారులను అడిగితే ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఈసారి ఇంకుడుగుంతలు మా వల్ల కాదని ఏదైన ఏజెన్సీలకు అప్పగించాలని సర్పంచులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా ఇంకుడుగుంతలు మరుగుదొడ్లు ఏలా నిర్మించాలో వీటితో కలిగే లాభాలను జిల్లా కోఆర్డినేటర్ హరిణి వివరించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచితే జాతీయస్థాయి అవార్డులకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, ఎంపీడీవో ప్రభు, ఎంపీవో కృపాకర్, ఏపీఎం శంకర్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ హరిణి తదితరులు పాల్గొన్నారు.

# ‘రుణమాఫీ అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం’


మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణుల రైతుదీక్ష

**మల్లాపూర్:** రుణమాఫీ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు జంగిలి సునీత అన్నారు. బుధవారం మల్లాపూర్ మండలకేంద్రంలో బీజేపీ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టి తహసీల్దార్ రవీందర్కు మండల అధ్యక్షుడు ముద్దం సత్యానారాయణ, కిసాన్మోర్చా మండల అధ్యక్షుడు దేశెట్టి భూమేశ్తో కలిసి వినతిపత్రం అందించారు. రూ.1లక్ష రుణమాఫీకి బదులుగా రూ.90వేలు మాఫీచేస్తామనడం రైతులను వంచించడమేనన్నారు. కేంద్రం అందిస్తున్న ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలుచేయాలని కోరారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.1లక్ష మాఫీని వడ్డీతో సహా చెల్లించాలన్నారు. ధరణిపోర్టల్ను తక్షణమే రద్దుచేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలోనే వ్యవసాయ ఆధారిత పరిశ్రమ నిజాం షుగర్ ఫ్యాక్టరీని చెరుకు రైతుల కోసం మళ్లీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గసభ్యుడు గడ్డం నవీన్రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి మొరం తిరుపతి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**ఆర్డీవో కార్యాలయం ఎదుట..**

**కోరుట్ల:** రాష్ట్రంలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నాయకులు సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.1 లక్ష రైతు రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్లోని సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని, కేంద్రప్రభుత్వం తెచ్చిన రైతు ఫసల్బీమా అమలు చేయాలని, వ్యవసాయానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## వీడ్కోలు సమావేశం

**కథలాపూర్:** మండలంలోని తాండ్రియాల జెడ్పీ హైస్కూల్లో పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. సబ్జెక్టులవారీగా ఉపాధ్యాయులు సూచనలిచ్చారు.